# పత్రికా ప్రచురణ కొరకు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని యువతకు ఉపాధి అవకాశాలు పెంపొందించడం కోసం "డిజిటల్ ఎంప్లాయ్మెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ" (DEET) ప్రారంభించింది. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ప్రైవేట్ సంస్థల్లో నిరంతరం ఉద్యోగాల కల్పన కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI) తో కూడిన DEET అంతర్జాల వేదికను తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారు తేది: 04.12.2024 రోజున పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ప్రారంభించారు. ఈ అంతర్జాల వేదికలో నిరుద్యోగులు ఎటువంటి ఖర్చు లేకుండా ఉచితంగా నమోదు చేసుకోవచ్చు. DEET రిజిస్ట్రేషన్ ప్రక్రియలో భాగంగా ఉద్యోగార్థుల ప్రాథమిక సమాచారంతోపాటు విద్యార్హతలు, నైపుణ్యాలు మొదలగు మౌలిక సమాచారంతో తమ ప్రొఫైలు పూర్తి చేయవలసి ఉంటుంది. మీరు పూర్తిచేసిన రిజిస్ట్రేషన్ వివరాల ఆధారంగా మీ వ్యక్తిగత రెజ్యూమెను (RESUME) ను అందిస్తుంది.

దరఖాస్తు ప్రక్రియ పూర్తి చేసుకున్న నిరుద్యోగ యువతకు నైపుణ్యాలు, విద్యార్హతలు, నివాస ప్రాంతం మొదలగు ప్రాధాన్యతల ఆధారంగా ఉద్యోగ సమాచారాన్ని అందిస్తుంది. ఈ అంతర్జాల వేదికలో Manufacturing, IT, Pharma, Agricultural మొదలగు అనేక రంగాలకు సంబంధించిన ప్రైవేట్ సంస్థల యజమానులు (ఉద్యోగదారులు) నమోదు చేసుకుని వారికి కావలసిన నైపుణ్యాలు, అనుభవం మరియు అర్హతలను తెలియపరుస్తూ ఉద్యోగాలను ప్రకటిస్తారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(AI) ఆధారంగా పనిచేసే ఈ డీట్ డిజిటల్ ప్లాట్ఫామ్ నిరుద్యోగులను మరియు ఉద్యోగదారులను కలుపుతూ వీరిద్దరి మధ్య ఒక ప్రధాన వారధిగా పనిచేస్తుంది. అదేవిధంగా నిరుద్యోగ యువత తమ ఆశించిన నైపుణ్యాలను పెంపొందించుకునేందుకు వివిధ నైపుణ్య శిక్షణ సంస్థల మరియు కోర్సుల సమాచారం అందిస్తుంది.

ప్రస్తుతం చదువుతున్న ITI, Polytechnic, Degree విద్యార్థులకు కావలసిన Internships, చదువు పూర్తయిన విద్యార్థులకు కావలసిన Apprenticeship ల సమాచారం కూడా అందిస్తుంది. తెలంగాణ రాష్ట్రంలోని యువతకు ప్రైవేటు రంగంలో నిరంతర ఉద్యోగ కల్పన లక్ష్యంగా ప్రారంభించిన ఈ DEET లో వెంటనే నమోదు చేసుకున్నట్లయితే మీ నైపుణ్యాలకు మీ విద్యార్హతలకు సరిపోలే ఉద్యోగాలను వెంటనే పొందవచ్చు.

ఈ DEET App సేవలను పొందడానికి : ఆండ్రాయిడ్ ఫోన్ వినియోగదారులకు:

https://play.google.com/store/apps/details?id=com.tsdeet&pcampaignid=web_share

ఐఫోన్ వినియోగదారులకు : https://apps.apple.com/in/app/deet-telangana-job-portal/id1630082012?platform=iphone

లేదా DEET Official Website ను సందర్శించండి: https://deet.telangana.gov.in/